# శ్రీహరిదాసులు





కళాగౌతమి

డా॥ బులుసు వేంకటసత్యనారాయణమూర్తి

# శ్రీహరిదాసులు

కళాగౌతమి

**డా॥ బులుసు వేంకట సత్యనారాయణ మూర్తి**

**కళాగౌతమి**

6-13-15, టి.నగర్, రాజమండ్రి

సెల్ : 9866290025

# శ్రీహరిదాసులు


| | | |
|---|---|---|
| రచయిత | - | **డా॥ బులుసు వి.ఎస్.మూర్తి** |
| మొదటి ముద్రణ | - | 2012 |



సర్వహక్కులు రచయితవి


| | | |
|---|---|---|
| ప్రతులు | - | 1000 |
| వెల | - | |
| డి.టి.పి. | - | **సిహెచ్. శ్రీనివాస్**<br>ఎస్.ఎస్. డిజైన్స్, రాజమండ్రి<br>సెల్ - 7893911173 |
| ముద్రణ | - | **సుధా ఆఫ్‌సెట్**<br>రంగ్రీజుపేట, రాజమండ్రి<br>సెల్ - 9440372046 |
| ప్రతులకు | - | **కళాగౌతమి**<br>6-13-15, టి. నగర్,<br>రాజమండ్రి - 533 101<br>ఫోన్ - 2441829,<br>సెల్ - 98662 90025 |



ఈ గ్రంథం **తిరుమల తిరుపతి దేవస్థానమువారి**
ఆర్థిక సహాయంతో ముద్రింపబడినది.
ఈ గ్రంథ ముద్రణ అనంతరం వచ్చే విమర్శలకు,
చట్టరీత్యా తీసుకొనే చర్యలకు గ్రంథకర్తగా నాదే బాధ్యత.

# దాస సాహిత్యం

శ్రీ మధ్వాచార్యులు, వారి అనుయాయులు భగవంతుణ్ణి భక్తితో స్మరించడానికి ‘కీర్తన’ అత్యంత పరిణామకారి అని భావించారు. ఆ కీర్తనలే ప్రధానమైన దాససాహిత్యం యొక్క ఆవిర్భావం సమాజానికి దంభాచార రహితమైన ధార్మికత, నైష్కర్మ్య తత్త్వం, సంపూర్ణ శరణాగతి వీటి ప్రతిపాదనమే ప్రధానలక్ష్యంగ జరిగింది. హరిదాసులు తమ కీర్తనలద్వారా దురాచారాలను తిరస్కరిస్తూ భగవంతునియందు నిష్కల్మషమైన భక్తితో జీవించడం ఎలాగో ప్రచారంచేశారు. సామాన్యజనుల ఎదుట నైతిక జీవనమంటే ఏమిటో వారు ప్రదర్శించి చూపారు. సరళమైన భాషలో భగవత్తత్త్వాన్ని ప్రజలకు తెలియపరిచారు. పరమాత్ముని కరుణ, సర్వవ్యాపకత, వైభవం, పారమ్యం ఇత్యాదులను వివరిస్తూ శరణాగతులకు భగవంతుని అభయహస్తం తప్పక దొరుకుతుందనే విశ్వాసాన్ని ప్రజలలో పాదుకొల్పారు.

వారు ప్రచారంచేస్తున్న కీర్తనలలోని భాషామాధుర్యం అన్ని వర్గాలవారిని సులభంగ ఆకర్షించగలిగింది. విశేషంగ మహిళలు హరిదాసుల కీర్తనలలోని గేయఫణితికి విశేషంగ ఆకర్షితులయ్యారు. దైవనామాల్ని పాడుకోవడం, వాటిని తమ పూజావిధానంలో ఒక భాగంగా చేసుకోవడం పరిపాటిగ ప్రారంభమయింది. ఈ కీర్తనలు తరాల తరబడి నిలబడడానికి మహిళలే సింహభాగం నిలుస్తారనడంలో సందేహంలేదు.

హరిదాసులు సమాజంలోని కటువైన విషయాలను కళ్ళకు కట్టినట్టు జనుల ముందు పెట్టారు. వాటి కృతకత్వం, పొల్లుతనం, వంచనత్వంపట్ల ప్రజలను చైతన్యపరుస్తూ శుద్ధభక్తిని అవలంబించడంద్వారా పరిశుద్ధ సమాజ నిర్మాణం సాధ్యమని ప్రతిపాదించారు. ద్వైత సిద్ధాంత ఆదర్శాలను ప్రజలకు అర్థమయ్యే భాషలో జనప్రియంగ, ఆకర్షకంగ కీర్తించి వారి మనసులను చూరగొన్నారు. సామగాన ప్రియుడైన భగవంతుని స్వాధీన పరచుకోవడానికి సంగీత, సాహిత్యములే సాధనములని వారు వ్యాప్తిచేశారు. స్వయంగా భగవానుడే “యత్ర గాయంతి మద్భక్తాః – తత్ర తిష్ఠామ్యహం సదా” అన్నాడు. భగవద్భక్తుల గాథలివి. భక్తితో చదవండి.

ఈ పుస్తకం రచనకు నన్ను ప్రేరేపించి, ప్రోత్సహించిన మధ్వశ్రీ వై.వి.సుబ్బారావు గారికి నా హృదయపూర్వక అభివాదములు.

కళాగౌతమి

**డా॥ బులుసు వేంకటసత్యనారాయణమూర్తి**

# శ్రీహరిదాసులు


| | |
|---|---|
| శ్రీపాదరాయలు | 7 |
| వ్యాసరాయలు | 15 |
| వాదిరాజులు | 23 |
| శ్రీవైకుంఠదాసులు | 28 |
| పురందరదాసులు | 33 |
| పస్రన్న వెంకటదాసులు | 43 |
| గోపాలదాసులు | 47 |
| విజయదాసులు | 52 |
| మోహనదాసులు | 56 |
| జగన్నాధదాసులు | 60 |
| మహిపతిదాసులు | 63 |
| కమలేశవిఠల | 63 |
| శ్రీదవిఠల | 64 |
| ప్రాణేశ విఠల | 67 |
| అభినవ జనార్దన విఠల | 70 |
| మొదలకల్లు శేషదాసులు | 73 |
| కనకదాసు | 77 |



శ్రీపాదరాయులు

# శ్రీపాదరాయలు

కన్నడ సాహిత్య చరిత్రలో దాస సాహిత్యం ఒక ప్రధానమైన శాఖ. జీవితాన్ని నియమనిష్ఠలతో సాగించి, ఆధ్యాత్మికమార్గ దర్శనానికి సంగీత, సాహిత్యాలను జతచేసి సాగినవారు హరిదాసులు. మోక్షసాధనకు భక్తి మార్గమే సులభమార్గమని వారు గ్రహించారు. ఈ హరిదాస పరంపరకి మార్గదర్శకులు శ్రీపాదరాయలు.

శ్రీపాదరాయలు జన్మస్థలాన్ని గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. బెంగళూరు జిల్లా చెన్నపట్టణం తాలూకాలోని అబ్బూరు శ్రీ బ్రహ్మణ్యతీర్థుల బృందావనంవున్న ప్రదేశం. బ్రహ్మణ్యతీర్థుల మాతృమూర్తి, శ్రీపాదరాయల మాతృమూర్తి అక్కాచెల్లెళ్ళు. కాబట్టి శ్రీపాదరాయల బాల్యం అబ్బూరులో సాగిందని ఒక వాదం. శ్రీపాదరాయల తల్లిదండ్రులు శేషగిరి ఆచార్యులు, గిరియమ్మ గారలు. కోలారు జిల్లా ముళబాగిలులో ఉండేవారనీ, ఇక్కడే శ్రీపాదరాయలు జన్మించారనీ మరొక అభిప్రాయం. “శ్రీపాదరాజ కథామృత, శ్రీపాదరాజ చరిత్ర” మొదలైన గ్రంథాల్లో శ్రీపాదరాయల జన్మస్థలం “శ్రీరంగ” మని చెప్పబడింది. శ్రీపాదరాయల తల్లిదండ్రులు ఇక్కడ కొంతకాలం నివసించారు. వీరు తుళు వంశానికి చెందిన వైష్ణవ బ్రాహ్మణులు. “పూగవనాన్వయజ” (పోకవనంలో పుట్టినవారు) అని వారి ఇంటిపేరుగ ఉండేది. పంచ ద్రావిడ బ్రాహ్మణులలో ఈ పూగవనాన్వయజ బ్రాహ్మణులను “తోటం తిల్లాయ”లనీ పిలిచేవారు. తోటం తిల్లాయలంటే తోటలో నివసించేవారని చెప్పాలి. శ్రీమధ్వాచార్యుల తండ్రి “మధ్యగేహభట్ట”ని “నడ్డం తిల్లాయ” అని పిలిచేవారట. శ్రీపాదరాయల జననం క్రీ.శ. 1406లో జరిగింది.

పూర్వాశ్రమంలో శ్రీపాదరాయల పేరు లక్ష్మీనారాయణ. వీరి బాల్యాన్ని గూర్చిన గ్రంథస్థాధారాలు ఏమీ లేవు. శ్రీనిధితీర్థుల “శ్రీపాదరాజాష్టకం”, అలాగే భీమాచార్యులు రచించిన “శ్రీపూర్ణబోధ గురువంశ కల్పతరు” తీర్థుల యత్యాశ్రమ స్వీకారానంతర విషయాలను తెలియజేస్తున్నాయి. లక్ష్మీనారాయణకు బాల్యంలో విద్యాభ్యాసం లభించలేదు. తల్లిదండ్రులకు కుమారుని విద్యాభ్యాసంపట్ల శ్రద్ధ లేదో లేక పేదరికమో ఏకారణంచేతనో విద్యాభ్యాసంమాత్రం సాగలేదు. లక్ష్మీనారాయణ పశువులను మేపుతూండేవాడు. స్వర్ణతీర్థులు ఈ పిల్లవానిని చూసి, వాని వినయానికి, సౌశీల్యానికి అచ్చెరువంది తన శిష్యునిగ స్వీకరించిన విషయం అనేక కృతుల్లో నిర్ధారించబడింది. 1745లో రచింపబడిన శ్రీకాంతతీర్థుల ఒక కృతిలో ఈ సంగతి విశదపరచ బడింది. శ్రీపాదతీర్థులు రాఘవేంద్రమఠ పూర్వ పరంపరలోని వారు.

లక్ష్మీనారాయణ, స్వర్ణతీర్థులను 1412లో చేరుకున్నారు. అప్పటికి ఆయన వయస్సు ఏడు సంవత్సరాలు. ఉపనయనం, విద్యాసంస్కారం, విధి ప్రకారం సన్యాసాశ్రమ స్వీకారం అన్నీ

వరుసగా జరిగిపోయాయి. అనంతర కాలంలో యతిగా ప్రౌఢ విద్యానిధులైన విబుధేంద్రతీర్థుల దగ్గర విద్యావ్యాసంగానికి వెళ్ళారు. తమ మఠానికి ఉత్తరాధికారి కావడానికి కావలసిన విద్యార్జన ఆ యతి సాధించాలని స్వర్ణతీర్థుల ఆశ, ఆశయం. యువ యతి ద్వైతసిద్ధాంత పరమైన సమస్త విద్యలను శీఘ్రకాలంలోనే అభ్యసించి గురువుల అభిమానాన్ని, విశ్వాసాన్ని చూరగొన్నారు.

రాయచూరు జిల్లాలో 'కొప్ర' అనే గ్రామంలో విబుధేంద్రులు యువ యతికి ద్వైతసిద్ధాంత తత్వాన్ని బోధిస్తున్నారు. సరిగా అదే సమయంలో ఉత్తరాదిమఠ శ్రీరఘునాథతీర్థులు అక్కడికి విచ్చేసారు. ఆయన ఆ యువ యతి విద్వత్తు, విద్యకుతగ్గ వినయం చూసి అమితంగా మెచ్చుకున్నారు. అంతేకాదు ఆ యువ యతి శ్రీపాదులైన తమకంటె మహామహిమాన్వితు డవుతాడని గ్రహించి 'శ్రీపాదరాజ' అనే పేరుతో సంబోధించి గౌరవించారు.

**ఏవం తేషాం నామ దత్వా గాయకైస్తు సభా స్థలే**
**ఘోషయామాసు రత్యంతం తేష ప్రేమ సమన్వితాః**

అలా అందరి అభినందనలతో శ్రీపాదరాజ నామాన్ని ప్రసాదించి ప్రేమపూర్వకంగా శిష్యులందరిచేత పలుమార్లు సభాస్థలి మారుమ్రోగేలా కీర్తింప చేసారు. తరువాతి కాలంలో 'శ్రీపాదరాజ' అనే ఈ పేరే శాశ్వతనామంగా నిలిచిపోయింది. విద్యాభ్యాసానంతరం శ్రీపాదరాయలు తమ ఆశ్రమ గురువులైన స్వర్ణతీర్థులను తిరిగి చేరుకున్నారు. శ్రీపాదరాయల విద్యా, వినయ సంపన్నతకు, అఖండ మేధాశక్తికి స్వర్ణతీర్థులు సంతోష భరితులయ్యారు. ఉత్తరాధికారి కావడానికి కావలసిన అన్ని అర్హతలు ఆయనకున్నాయని ఆనందపడ్డారు. అందుచేత పీఠానికి శ్రీపాదరాయలను పట్టాభిషిక్తులను చేసి, తమ సంస్థాన సకల వైభవాన్ని వారికి అప్పగించి 1420లో బృందావన ప్రవేశం చేసారు.

ఈ సమయానికి "ముళబాగిలు" నాటి పాలకుల రాజధాని పట్టణంగ విలసిల్లుతోంది. విజయనగర రాజుల పాలనకు అధీనులై ఆ రాజులు పరిపాలన సాగిస్తున్నారు. ఆ పట్టణం అక్షోభ్యతీర్థులు విద్యారణ్యులను వాదంలో ఓడించిన ప్రదేశంగ, ద్వైతమత ప్రతిష్ఠాపన జరిగిన ప్రదేశంగ ప్రసిద్ధి వహించింది. విజయ నగర రాజ్యానికి మూడవ వాకిలిగ పేరొందిన ఈ ముళబాగిలులోనే శ్రీపాదరాయలు తమ మఠం స్థాపించారు. నాటినుండి ముళబాగిలు ప్రముఖ విద్యా కేంద్రంగ ప్రసిద్ధి కెక్కింది. వ్యాసరాయలు శ్రీపాదరాయలవారి శిష్యులు కావడం ఈ విద్యాకేంద్రం ప్రతిష్ఠ మరింత పెరగడానికి కారణమైంది. దీనినే పేర్కొంటూ తరువాతి కాలంలో కవులు స్తోత్రం చేస్తూ :

**"సిరినారాయణయోగి శ్రీపాదరాయరల్లి**
**వర విద్యాభ్యాసవ మాడిదె నీను"** అనీ
**"మునిరన్న శ్రీపాదరాయన్న బళియల్లి**
**చెన్నాగి విద్యా సంపన్న రాదరు"** అనీ అన్నారు.

పురందరదాసుల, విజయదాసుల ఈ కృతులు వ్యాసరాయలు శ్రీపాదరాయల దగ్గర విద్యాభ్యాసం చేశారన్న సంగతిని విశదపరుస్తోంది. శ్రీపాదరాయలు మఠాధిపత్యం స్వీకరించి, ముళబాగిలులో మఠం స్థాపించిన తరువాత చాలా ప్రముఖులుగ ప్రచారం పొందారు. వారు చూపే మహత్తులను శ్రీనిధితీర్థుల "శ్రీపాదరాజాష్టకం" లోను, ఇతర దాసుల పదాల్లోను వివరింప బడింది. వాటిలో కొన్ని:

1. వ్యాసరాయలను పామొకటి బాధిస్తున్నప్పుడు ఆ సర్పానికి అర్థమయ్యే భాషలోనే మాటలాడి ఆ బాధనుండి ఆయనకు విముక్తి కలిగించారు.
2. ఒక బ్రాహ్మణునికి సంభవించిన బ్రహ్మహత్యా దోషాన్ని పరిహరించినా, జనులు శంకించినప్పుడు, నూనిలో తడిసిన మలిన వస్త్రాన్ని శంఖోదకం చల్లి తెల్లని శుభ్ర వస్త్రంగ మార్చి చూపి వారి శంకను పోగొట్టారు.
3. సాళువ నరసింహరాయల బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టారు.
4. దుష్టులు కొందరు నైవేద్యంగ మాంసాహారాన్ని పెట్టగ వానిని మధుర ఫలాలుగ మార్చి వారికి కనువిప్పు కలిగించారు.
5. హయగ్రీవ మంత్రంతో కాశీ పండితుల మోసాన్ని బట్టబయలుచేసి విజయం సాధించారు.
6. నృసింహతీర్థం ప్రక్కనుండి గంగను ప్రవహింపచేశారు.

ఈ విధంగ అద్భుత పురుషులైన శ్రీపాదరాయలు సాళువ నరసింహ రాయల బ్రహ్మహత్యా దోషం నివారించడంతో ఆయన రాజ్యంలో రాజకీయ ప్రాభవాన్ని సంపాదించుకున్నారు. తిరుపతి క్షేత్రంలోని దేవుని వాహనాలను తమ స్వంత పనులకు వాడుకోకూడదని రాజు ఆజ్ఞ విధించాడు. తన ఆజ్ఞ నతిక్రమించిన బ్రాహ్మణులను చంపించిన కారణంచేత నరసింహరాయలకు బ్రహ్మహత్యా దోషం సంక్రమించింది. అపుడు ఆ రాజు శ్రీపాదరాయలను ప్రార్థించగ ఆయన తన శంఖోదకంతో ఆ రాజు బ్రహ్మహత్యాదోషాన్ని నివారించగలిగారు. అంతట వీరనరసింహరాయలు శ్రీపాదరాయలను తన రాచనగరుకు ఆహ్వానించి ఘనంగ సత్కరించాడు. విజయనగర రాజ్య సింహాసనమీద ఆయనను కూర్చోబెట్టి రత్నాభిషేకం చేసి, చేతికి సువర్ణకంకణం తొడిగాడు. ముత్యాల కవచమున్న మేల్తురాయి, రత్నాలు చెక్కిన కర్ణకుండలాలు, కస్తూరీతిలకం, శ్రీగంధలేపనంతో శ్రీపాదరాయలు ప్రకాశించారని శ్రీవ్యాసరాయలు ఆయనను స్తుతించారు. ఈ విధంగ శ్రీపాదరాయలు తనయొక్క అనేకానేక మహిమలతో సిద్ధపురుషు లనిపించుకున్నారు. అలాంటి శ్రీపాదరాయల వారి కీర్తిని శ్రీవ్యాసరాయలవారు ఒక కీర్తనలో ఇలా పేర్కొన్నారు :

**వాది గజ మస్తకాంకుశ సుజన గేయ**
**మేదీనీ సుర వంద్య శ్రీపాద రాయ**
**సకల శాస్త్ర కలాప, సన్యాస కుల దీప**
**సకల సత్య స్థాప, సుజ్ఞాన దీప**
**ప్రకట పావన రూప, అరి కుజన మత లోప**
**నికట వర్జిత పాప, కీర్తి ప్రతాప ॥**

వేదాంత సామ్రాజ్యంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన శ్రీపాదరాయలు "హరి పాదాంబుజ భృంగుడు, శత్రు తిమిర పతంగుడు" అయ్యారు.

ఒకసారి పండరిపురంలోని భీమానదిలో స్నానం చేస్తూండగా వారికి శ్రీరంగ విఠలుని విగ్రహం లభించింది. ఆ తరువాత ఆ ప్రతిమే వారి ఆరాధ్యదైవ మయింది. అందుకే వారు వారి కీర్తనలలో ఆ రంగ విఠలుణ్ణే చివర అంకితంగ ఎంచుకున్నారు. శ్రీపాదరాయలు అత్యంత వైభవంతో మఠాధిపత్యాన్ని నిర్వహించారు. "ముళబాగిలు"లోని మఠం శ్రీపాదరాయల మఠంగానే ప్రసిద్ధమయింది.

ఆ కాలంలోని గొప్ప విద్యాలయాలలో ముళబాగిలు ఒకటిగా పేరొందింది. ఇక్కడకు చేరుకున్న భాగవతబృందం కన్నడ కీర్తనలను పూజాకాలంలో పాడుతూండేవారు. శ్రీపాదరాయలే స్వయంగ కీర్తనలు రచించి, పాడి సామాన్య జనులకు అర్థమయ్యే రీతిలో పూజాకార్యక్రమాలు నడిపిస్తూండేవారు. కన్నడంలో వచనకారులయిన "శివశరణుల" వలెనే శ్రీపాదరాయలు "హరిశరణ" శాఖ నేర్పాటు చేశారు. ఈ విధంగ భావి హరిదాస పరంపరకు వీరే ఆద్యులయ్యారని చెప్పవచ్చు. శ్రీపాదరాయల ఈ మార్గదర్శనమే శ్రీవ్యాసరాయల సంస్థానంలోను కొనసాగి పురందరదాసుల వలన నవచైతన్యాన్ని పొందింది. ఈ విధంగ శ్రీపాదరాయలు ఒక పరంపరకు నాందీవాచకం పాడి నిర్మాపకులయ్యారు.

1420లో మఠాధిపత్యాన్ని స్వీకరించిన శ్రీపాదరాయలు సుదీర్ఘ కాలం ద్వైతమత ప్రచారం చేసి మఠం అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1504లో శ్రీపాదరాయలవారు బృందావన ప్రవేశం చేశారు. ఏడవ సంవత్సరంలో సన్యాసాశ్రమ స్వీకారం చేసి, పదహారవ సంవత్సరంలో మఠాధిపత్యం స్వీకరించి, తొంబైయెనిమిది సంవత్సరాల సుదీర్ఘ కాలం జీవించి సమాధి స్థితులయ్యారు.

శ్రీపాదరాయలు సంస్కృతంలోకూడా అపారమైన పాండిత్యం ఉన్న వారైనా కన్నడంలోనే కీర్తనలను రచించారు. వీరు రచించిన "వాగ్వజ్రమ"నే సంస్కృత గ్రంథం ముళబాగిలు మఠంలో నేటికీ సురక్షితంగ పూజలందుకుంటోంది. శ్రీపాదరాయల భక్తిపరమైన గీతాలనుండి వారి

ఆంతర్యాన్ని మనం గ్రహించుకోగలం. ప్రసంగానికి అనుగుణంగా పుట్టుకొచ్చే భావనలన్నీ భక్తిభావనతో సమ్మిళితమై కృతిరూపాన్ని పొందుతూండేవి. "యాకె హుట్టిసిదె నీ సాకలారదె" అనే కీర్తనలో ఆర్తభావ సమగ్ర స్వరూపాన్ని దర్శింపచేశారు. ఆర్త భావమే వ్యాకులమై దైన్యపు మాటల క్రమంలో చివరకు సమర్పణభావ స్థితికి చేరుకుంటుంది. తనను అలక్ష్యం చేస్తున్న భగవంతునిపై భక్తునికి ఒకవిధమైన అసంతృప్తి ప్రబలుతుంది. భార్యాబిడ్డలను వదలి అరణ్యానికి పోయి దైవాన్ని నమ్ముకున్నా కష్టాలుమాత్రం తప్పడంలేదు. "కుడితె కొడువవరిల్ల, నుడియ కేళు వరిల్ల" "ఆళు దేహవ గేణు కీల్మాడి పల్మొరెదు" బ్రతుకు భారమైతే ఇంకెందుకు? భక్తుడు ఒక్కొక్క నిముషం ఒక్కొక్క యుగంగ దీనార్తు డవుతాడు. వ్యాకులత చెందుతాడు. విసిగి వేసారి చివరకు దైవాన్నే నిలదీస్తాడు. ఇలా ప్రశ్నిస్తాడు :

**ఎందెందు సిరి యరసనెందు శ్రుతి**
**సారుతిదె, బందుదీగేను సిరియో కృష్ణ !**
**ఈరేళు లోక కాధారనాదవగె**
**బలు భారవాదవనె నాను కృష్ణ !**

ఈవిధంగ భగవంతుని సర్వవ్యాపిత్వం, సర్వశక్తిత్వం, భక్తవత్సలత్వాలను భక్తులు ఒక్కోసమయంలో శంకిస్తూంటారు. మనసులో వ్యధ, ఉద్రేకం అధికమవుతూంటే భగవంతుడు తప్ప వేరెవరూ తనను ఉద్ధరించలేరని నమ్మకం అతనికి బలపడుతుంది. ఆ భగవంతుని దర్శనం కాకపోతే ప్రాణత్యాగానికైనా భక్తుడు ఆ సమయంలో సిద్ధపడిపోతాడు.

**ఉరియొళగె బిద్దు శరీరవను కళెయలో**
**వరువతవనేర్యురుళలో కృష్ణ !**
**గరళమడువనె ధుముకి ఉరగఫణ తుళియలో**
**ఎరడొందు శులకాయలో కృష్ణ !**
**కొరళిగ్గళవ హాకి మరవేరి కరబిడలో**
**కరగసది శిరకొయ్యలో కృష్ణ !**
**కరుణవారిధి ఎన్న కరపిడిదు సలహిదరె**
**ధరెయొళుద్ధరిప ర్యారో కృష్ణ !**

ఎనిమిది చరణాల ఈ కీర్తనలో ఆర్తినుండి సమర్పణభావం వరకు అనేక అంచెలను మనం గుర్తించగలుగుతాం. సాహిత్య గుణం, శృంగారం, మధుర భావనల వ్యక్తీకరణకు వేణుగీత, శృంగార పారిజాత, భ్రమర గీతలను తప్పక చూడాలి. శ్రీపాద రాయలు సృష్టించిన గోపికల మధుర ప్రపంచాన్ని సందర్శిస్తే దాససాహిత్య ప్రారంభ కాలంలోనే ఎంత హృద్యంగ, హృదయ

రంజకంగ ప్రారంభమయిందో తెలిసివస్తుంది. ఈ జగత్తునే మరచి తన్మయత్వంతో గోపికలు అభినయిస్తున్నట్లుగ శ్రీపాదరాయలు మధురాతిమధురంగ చిత్రించారు. ఈ శృంగారమంతా భక్తులకొరకు కృష్ణలీలగానే కవి భావన.

శ్రీపాదరాయలు మహాసంస్థానాధిపత్యాన్ని పొంది అభివృద్ధితోపాటు అనంతఖ్యాతిని పొందిన కాలానికి కన్నడం వాడుకభాషగ అన్ని వ్యవహారాల్లోను ప్రచలితమవుతూవుంది. అనాదిగ విద్యావంతుల అందరి ఇళ్ళలోనూ సంస్కృత భాషాధ్యయనం అనూచానంగా వస్తూ ఉండేది. కలికాల మహత్వంచేత క్రమంగా బ్రాహ్మణుల్లోకూడా సంస్కృతాధ్యయనం సన్నగిల్లుతూ వచ్చింది. దానికి తోడు కర్ణాటకలో వీరశైవమత ప్రభావం అధికమై ఆ మత గ్రంథాలు కన్నడభాషలో రచింపబడి అధిక ప్రజాదరణ పొందసాగాయి. ఆ గ్రంథాలు జనసామాన్యులతో విశేష పరిచయమున్న దైవభక్తులచే రచింపబడటంచేత అతి సామాన్యజనానికి కూడా సులభంగా అర్థమయ్యేరీతిలో వ్రాయబడుతూండేవి.

వేదాంత గ్రంథాలు అతి కఠినములై గురూపదేశం లేనిదే అర్థంకానివై పోయాయి. ఈ దుస్థితిని చూసి సంస్కృతభాషా పరిజ్ఞానంలేని సామాన్య జన సమాజానికి వేదాది శాస్త్ర గ్రంథాలు చదివి అర్థంచేసుకోగల జ్ఞానసాధన లోపాన్ని, వారు పడే అవస్థను కనులార కాంచి, తమిళ భాషా పండితులు కేవలం తమిళ భాషజ్ఞులైన సామాన్యజనులకోసం వేదాది మహాగ్రంథాలను తమిళభాషలో అనువదించి, అవి మూల సంస్కృత గ్రంథాలకు ప్రతిరూపాలవడంచేత వానికి “తమిళ ప్రబంధ – ద్రావిడ వేద” అనే అన్వర్థనామంతో ప్రచారానికి తెచ్చారు. వానిని స్వర పూర్వకంగ పఠించే విధానాన్నీ అమలులోకి తెచ్చారు. వీనినే “శ్రీవైష్ణవ – శ్రీరామానుజాచార్యుల – విశిష్టాద్వైత మతానుసారుల” ప్రబంధములుగ చెబుతూంటారు.

శ్రీపాదరాయలు తమ ద్వైతమత సిద్ధాంత తత్త్వ ప్రచారంకోసం ప్రసిద్ధ క్షేత్ర తీర్థాలను సందర్శిస్తూ తమిళదేశంలోని ప్రాచీన ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీరంగ క్షేత్రానికి దిగ్విజయంచేసి అక్కడి పండితులచే ప్రార్థింపబడి కొంతకాలం అక్కడే గడిపారు. ఇలా అక్కడ ఉన్న కాలంలో శ్రీపాదరాయలు ప్రతిరోజూ ప్రఖ్యాతులైన బ్రాహ్మణ పండితులు ఉచ్ఛైస్వరంతో దేవస్థానంలో ఆ తమిళ ప్రబంధాలను పఠిస్తూండడం విన్నారు. దానికి అనివార్యమైన కారణాలనూ తెలుసుకున్నారు. సంస్కృతభాషా పరిజ్ఞానంలేని కన్నడిగులకు పారమార్థిక జ్ఞాన సాధనకోసం వేదాది శాస్త్ర గ్రంథాలను వారి కర్థమయ్యే కన్నడభాషలో అందివ్వడమే తరుణోపాయమని ఆయన తలంచారు. ఈ మహాత్ముడు తన జీవనయానంలో చేసి చూపించిన అనేక మహత్కార్యాలలో ఇది విశిష్టమైనది అని చెప్పవచ్చును. కన్నడిగులు జన్మజన్మలకు ఋణం తీర్చలేని మహోపకారాన్ని చేసినవారయ్యారు శ్రీపాదరాయలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sriharidasulu**

* * *